

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

మంగళవారం 8 జూలై 2025 8 పేజీలు






## కామారెడ్డి సమగ్రాభివృద్ధికి
# పటిష్ట చర్యలు

- రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- 100 పడకల ఆసుపత్రి, ట్రామా సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి
- విద్యుత్ సరఫరా సజావుగా సాగేందుకు అవసరమైన సబ్ స్టేషన్ల నిర్మాణం
- పెండింగ్ సాగునీటి ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- లాభసాటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి కొమటిరెడ్డి



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (మిగతా 2లో)



## శ్రీ చైతన్య విద్యా సంస్థకు
# జరిమానా నోటీసులు..

**సూర్య- బాన్సువాడ రూరల్**

కార్పొరేట్ పేరుతో మోసం సోమవారం సూర్య దిన పత్రికలో వార్త కథనం ప్రచురితమైంది. వార్త కథనానికి అధికారులు స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆ పాఠశాలకు సోమవారం జరిమానా నోటీసులు జారీచేశారు. గుర్తింపు లేకుండా విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాన్సువాడ పట్టణం వీక్లీ మార్కెట్ రోడ్డులో గల శ్రీ చైతన్య విద్యా సంస్థపై మండల విద్యా శాఖ అధికారి తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ తరగతులు కొనసాగిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరుతూ, అధికారికంగా నోటీసు జారీ చేశారు. ఈ పాఠశాల గుర్తింపు లేకుండా విద్యాకార్యక్రమాలు నిర్వహిస్తున్నదనే ఫిర్యాదులపై తేదీ 04.07. 2025 న రెండోసారి పర్యవేక్షణ చేపట్టిన మండల విద్యాధికారి, పాఠశాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని నివేదికలో పేర్కొన్నారు. పాఠశాల. మూసివేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, పాఠశాల యాజమాన్యం ఆదేశాలను బేఖాతరు చేస్తూ తరగతులు కొనసాగిస్తోంది.



"కార్పొరేట్" పేరుతో మోసం

- గుర్తింపు లేకుండానే తరగతుల నిర్వహణ..
- విద్యా ప్రమాణాలకు విరుద్ధంగా ఫేక్ ప్రచారాలు
- విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో!

సూర్య -బాన్సువాడ

"కార్పొరేట్ స్టాండర్డ్ విద్య", "హైదరాబాద్ ఉపాధ్యాయులు", "అంతర్జాతీయ మాధ్యమం" అనే మాటలతో తల్లిదండ్రుల్ని ఆకర్షించే బాన్సువాడలోని ఒక ప్రైవేట్ విద్యాసంస్థ అసలు వాస్తవం బయటపడుతోంది. విద్యాశాఖ అవసరమైన ధ్రువపత్రాలు అడిగితే సకాలంలో వాటిని సమర్పించలేక, డిఈఓ కార్యాలయం స్పష్టంగా గుర్తింపు నిరాకరించినా, యాజమాన్యం అడ్డగోలుగా తరగతులు కొనసాగిస్తూ, తల్లిదండ్రులను మభ్యపెడుతోంది. బూటకపు ప్రచారాలతో తల్లిదండ్రుల్ని మభ్యపెడుతూ.. ఆశలురేపుతున్నారు."గుర్తింపు వచ్చేస్తోంది", "అదిగో వస్తుంది, ఇదిగో వస్తుంది," అంటూ అసత్యప్రచారాలుగా విస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నారు. 2వ

### చట్టాన్ని తుంగలో తొక్కిన పాఠశాల?

**సూర్య ఎఫెక్ట్**

ప్రభుత్వ అనుమతి లేకుండా విద్యా సంస్థను నడపడం, విద్యాహక్కు చట్టం ప్రకారం నేరం. ఇందులోని 18 (5) ప్రకారం ఇటువంటి ఉల్లంఘనపై రోజుకు 10,000 జరిమానా లేదా ? 1 లక్ష వరకు జరిమానా (మిగతా 2లో)

## పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా
# శక్తి విజయోత్సవ సంబరాలు

### - కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ (మిగతా 2లో)





సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



ఎర్ర బోగుడ భీమ్రావ్

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లింగంపేట్, జిల్లా : కామారెడ్డి

# కామారెడ్డి సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించి స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ళ సంజీవ్ రెడ్డి లతో కలిసి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా పూల మొక్క అందజేసి జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఘన స్వాగతం పలికారు. జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు – పిట్లం రోడ్,తిమ్మ నగర్ వద్ద 4 కోట్ల 86 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను మంత్రి ప్రారంభించారు. బిచ్కుంద నుంచి డోంగ్లీ వరకు 13 కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టిన రొడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పై కలెక్టర్, పలు ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యుత్ లైన్ సమస్యలు, సాగు నీటి ప్రాజెక్టులు, వైద్య ఆరోగ్య సేవలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా, అటవీ భూముల ఆక్రమణల, మహిళా సంఘాలకు రుణాలు వంటి పలు అంశాలను మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అదనపు సబ్ స్టేషన్ లు నిర్మించాలని, వీటి నిర్మాణానికి అనువైన భూములను ఎంపిక చేసి ప్రతిపాదనలు సమర్పించాలని, డిప్యూటీ ముఖ్యమంత్రితో చర్చించి వెంటనే సబ్ స్టేషన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి పెండింగ్ కాల్వ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ పనుల పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పై నివేదిక అందించాలని అన్నారు. పెండింగ్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అవసరమైన ప్రతిపాదనలు జూలై 9 నాటికి అందిస్తే తదుపరి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందుతుందని ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్ర ల బోర్డర్ రిమోట్ ఏరియా ఉందని, కావున ఇక్కడ 100 బెడ్ ల ఆసుపత్రికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జాతీయ రహదారి దగ్గర డ్రామా సెంటర్ అవసరం ఉందని , హైవే సమీపంలోని ఆసుపత్రిలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సన్న రకం ధాన్యం,కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా చూడాలని ఎరువుల వాడకం తగ్గించాలని అప్పుడే భూసారం కాపాడుకోగలుగుతామని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలని, వాస్తవ పరిస్థితులకు రికార్డులకు చాలా తేడా ఉంటుందని, భవిష్యత్తులో ఇలా జరగడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ యూనిట్ల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పేర్కొన్నారు. డి.ఎం.ఎఫ్.టీ నిధులను ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలకు కొనుగోలు, పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పనకు వినియోగించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన అదనపు పైప్ లైన్, బోర్ వెల్స్ పనులకు సర్వే నిర్వహించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్లు దశల వారిగా అర్హులందరికీ అందుతాయని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. 5 లక్షల రూపాయల 4 దశలలో లబ్ధిదారుల ఖాతాలలో గ్రీన్ ఛానల్ ద్వారా జమ చేయడం జరుగుతుందని అన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లక్షల మేరకు అందించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో తదుపరి అటవీ భూముల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇబ్బందులు కలిగించ వద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో పాత రోడ్డు మరమ్మత్తు, పునః నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదన సమర్పిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ పెట్రోల్ బంక్ రైస్ మిల్ వంటి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

**(మొదటి పేజీ తరువాయి)**

సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# రాష్ట్రమంత్రికి కలెక్టర్ ఎస్పీల స్వాగతం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర జిల్లా కలెక్టర్ ఆశీష్ సగ్వాన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి జాయింట్ కలెక్టర్ విక్టర్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ని స్వాగతించారు. అనంతరం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎస్పీలు పాల్గొని జిల్లా సమాచారాన్ని ఆయన కు నివేదించారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థకు జరిమానా నోటీసులు..

**(మొదటి పేజీ తరువాయి)**

విధించే అవకాశం ఉందనీ విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ విద్యాసంస్త నిర్వాకం పై మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాధికారికినివేదిక సమర్పించినట్లు తెలిసింది.

**తల్లిదండ్రుల్లో ఆందోళన**

గుర్తింపు లేకుండా పాఠశాల నడిపిస్తూ మోసం చేస్తున్నారని పలు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపి స్తున్నారు.. పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్తింపు లేకు ండా ఈ శ్రీ చైతన్య విద్యాసంస్త ను మొండిగా నడపడం పై విద్యార్థి సంఘాలు మండిపడు తున్నాయి. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ వ్యవస్థను ఎవరైనా ఎదిరిస్తే, ప్రభుత్వ వ్యవస్థ ల పై నమ్మకం లేని విద్యాసంస్థ విద్యార్థులకు ఏం విద్యాబుద్ధులు నేర్పిస్తుందని సామాజిక వేత్తలు ప్రశ్నిస్తున్నారు. సమాజం లో విలువలు నేర్పించాల్సిన విద్యాసంస్థ ప్రభుత్వ నియమనియమాలే పాటించకుండా విద్యార్థులకు ఏం బోధిస్తుందని,సమాజానికి ఎటువంటి పౌరులను అందిస్తుందని సామాజిక వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణికి 126 ఫిర్యాదులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


GOVERNMENT OF TELANGANA STATE

THE PRIMARY AGRICULTURE COOPERATIVE SOCIETY LTD MALTUMMEDA ,NAGIREDDYPET(M)-KAMAREDDY (Dist)

C.T.N NO. 01/PACS MALTUMMEDA /CW/2024-25 ,

Date: 08-07 -2025

Sealed tenders for the following works will be received in the office the Primary Agriculture Co-operative Society MALTUMMEDA , NAGIREDDYPET(M)-KAMAREDDY (Dist) from registered firms and contractors (Registered as per GO Ms. No.94 I&CAD department dt: 01-07-2003 and its Subsequent GO'S issued from time to time of class indicated in ColNo.10 and opened by the undersigned or his nominee in the presence of tenders of their authorised agents as per the details given below.

| Sl.No | Name of the work | Approximate value of work (Rs.in Lakhs) | 1% EMD to be paid alongth with application in shape of DD in favour of SECRETARY,PACS MALTUMMEDA | Date of Receipt of applications and issue of tender schedules | Date of reciept of tenders | Date of opening of Tenders | Cost of tender schedule including S.T in shape of DD in favour of SECRETARY,PACS MALTUMMEDA | Period of completion | Class of contractor firm elgible for tendering |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | CONSTRUCTION OF RCC ROOFED GROUND FLOOR PACS OFFICE BUILDING AT MALTUMMEDA VILLAGE OF NAGIREDDYPET (M) KAMAREDDY DIST.. PACS MALTUMMEDA 2024-25 | 25.00 LAKHS | 25000.00 | 09 -07-2025 TO 16-07-2025 upto 2.00 PM | 16 -07-2025 upto 3.00 PM | 16 -07-2025 UPTO 4.00 PM | 1500/- | (3) months | Class-V (civil) & above As per GO MS No. 94 I & CAD dt. 1-07-03 & its amendments. |

note:1. If theOffice happens tobe closed on the dates specified above the respective activity will be performed at the designated time on the next working day without any notification.

2. Any other details can be had from the office of the **SECRETARY, PACS MALTUMMEDA** , any working day during office hours.

3. Any Reason the PACS MALTUMMEDA will have the Rights and Powers for Cancelation.

To
Notice Board
Copy to The Branch MANAGER, THE NDCCB LTD Branch NAGIREDDYPET for information.
Copy to The CEO, THE NDCC BANK LTD Nizamabad for kind information.
Copy to The District COOPERATIVE Offier, KAMAREDDY for kind information.

SECRETARY
PACS MALTUMMEDA

Secretary
PACS Ltd. Malthummeda
Mdl: Nagireddypet, Dist: Kamareddy

సూర్య



# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## - పి డి ఎ స్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామా రెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఏస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవ త్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపో వడం వలన విద్యార్థుల చదువు పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే టిసి మెమో బోనఫైడ్ సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి కనుక స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై మీరే ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం







జరుగుతుంది. ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు వారి ధృవపత్రాలను కళాశాలలోనే వదిలివేయటం వలన పై చదువులకు వెళ్లడం లేదు దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది కావున ప్రజా పాల న పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఆరోగ్యారెంటీల అమలు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. మరియు 2005 విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టని అమలు అమలు చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనార్జిని ధ్యేయంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు దీనిపైన ప్రభుత్వాలు దృష్టి సాధించి ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని వారు అన్నారు.మరియు గ్రామాల నుండి పట్టణానికి చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవడం ఇబ్బందిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15% చార్జీలు పెంచడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమయ్యే విద్యార్థులపై బస్సు పాసులపై 15% చార్జీలు పెంచడం కుదిబండల మారిందన్నారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పోషక ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.పైన పేర్కొన్న డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సీఎం క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకు లు సాయికుమార్, శ్రీకాంత్, రాజేష్, మమత, కావ్య, లావణ్య ,మౌనిక, నాలుగు వందల మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెటీరియల్ పంపిణీ

**సూర్య -నసురుల్లాబాద్.**




నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవతరగతిచదువుతున్నవిద్యార్థులకు నవోదయ విద్యాలయసమితి నిర్వహించే ప్రవేశపరీక్ష ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచితంగా నవోదయ మెటీరియల్ ప్రీవియస్ పేపర్లను గ్రామానికి చెందిన సబ్బిడి రమేష్ సోమవారం అందించారు.ఈసందర్భంగాపరీక్షవిదివిదానాలను,విద్యార్థులకు వివరించారు.గ్రామాలలోని అన్ని వర్గాల విద్యార్థిలు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. తల్లితండ్రులు పిల్లలకుచదువువిషయంలో స్వేచ్ఛ నిచ్చి వారు ఉన్నతంగా నిలబడ్డానికి మార్గం సుగమనం చేయాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణంగా అవలంబింప చేసుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుల్లో రాణించ గలుగుతారు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు యమున, గంగారాం, సిఆర్పి నవీన్ కుమార్, బ్లూమింగ్ మైండ్స్ నవోదయ కోచింగ్ యాజమాన్య సభ్యుడు అఖిల్ గౌడ్, గ్రామస్తులు మోహన్,మెగులవ్వ , శ్రీనివాస్, చాంద్ పాషా, మహేష్, పాల్గొన్నారు.

# 12 న పాటల పోటీలు పాటల వర్క్ షాప్ గాయని గాయకుల రచయితల సదస్సు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా తెలంగాణ రచయితల వేదిక (తెరవే) ఆధ్వర్యం లో యువ గాయని గాయకులను ప్రోత్సహించే ఉద్దేశం తో పాటకు సలామ్ కార్యక్రమాన్ని ఈ నెల 12 న శనివారం రోజు ఉదయం 10- 30 గంటలనుంచి సాయంత్రం 4- 30 వరకు కామారెడ్డి లోని కర్షక్ బి ఇడి కళాశాల లో నిర్వహిస్తున్నట్లు తెరవే అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గఫూర్ శిక్షక్ మోహన్ రాజ్ తెలిపారు. యువతీ యువకులు కళాశాల విద్యార్థులు పాటలు పాడవచ్చని వర్క్ షాప్ లో పాల్గొన్న వారికి మొదటి మూడు బహుమతులు పాల్గొన్న ప్రతివారికి పాల్గొన్న సర్టిఫికెట్ అతిథుల ద్వారా ఇవ్వబడుతుందని ఒకరు ఒక పాట మాత్రమే పాడాలని ఉద్యమ సామాజిక సందేశ జానపద పాటలకు మాత్రమే అవకాశం ఉంటుందని పేరును నమోదు చేసుకునే వారు 9849062038 నంబర్ కు తేదీ 11 లోపు పేరు నమోదు చేసుకోవాలన్నారు. యువకులు కళాశాల విద్యార్థులు ఇట్టి అవకాశం ఉపయోగించుకోవాలన్నారు ప్రసిద్ధజి పాటల రచయితలు ప్రముఖ గాయకులు సంగీత దర్శకులు ప్రసిద్ధ కవులు అతిథులు గా పాల్గొనే ఈ కార్యక్రమం మూడు సెషన్లు గా నిర్వహించబడుతుందని సాహితీ కళా ప్రియులు గాయని గాయకులు కళాభి మానులు పెద్దసంఖ్యలో హాజరు కావాలన్నారు.

# నూతన అంగన్వాడీ నిర్మాణ పనులకు భూమి పూజ

**సూర్య బోధన్ రూరల్**



సాలూర మండలం హున్సా గ్రామంలో సోమవారం నూతన అంగన్వాడి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిల శంకర్, పంచాయతీరాజ్ AEE లిఖిత పలువురు ప్రజా ప్రతినిధులు భూమి పూజ చేశారు. అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందార్నా రవి, నాయకులు అల్లే రమేష్, సమ్మి శంకర్, ఇరాయప్ప, శివకుమార్,అశోక్, మాధవరావు,పిరాజీ, అర్జున్, ప్రకాష్ అంగన్వాడీ టీచర్ లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంట్రాక్టర్ సుదర్శన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి జిల్లాలో అన్ని మండలాల్లో గ్రామా ల్లో ఈ యొక్క జెండా ఎగురవేయ డం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగామాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బి ఎన్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఆఫీస్ ముందు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాగయ్య జండా ఎగిరేయడం జరిగిం ది. రాష్ట్ర ఎంఆర్పిఎస్ ఫౌండర్ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు శుభాకాం క్షలు తెలుపుతున్నా అని అన్నారు. మాదిగ దండోరా అను ఈ ఆర్గనేషన్ 1994 లో జూలై ఏడవ తారీకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుముడి అను నుంచి కు గ్రామాల్లో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దండోరాను ప్రారంభించారు.ఆనాటి నుండి ఈ నాటి వరకు 31 సంవత్స రాలు సుదీర్ఘమైన పోరాటాలు మాదిగ జాతికే పరిమితం ఆగకుండా సమాజంలో సంబాండవర్గాల అన్ని కులాలను అన్ని జాతులకు అండగా నిలుస్తూ వారి తరఫున ఎన్నో పోరాటాలు చేస్తూ మాదిగల ఆకాంక్ష అయినటువంటి ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్న తరుణంలో ఇంతమంది మాదిగ యువకులు ఆడబిడ్డలు ప్రాణాలర్పించారు. అంతేకాకుండా అన్ని జాతులకు అన్ని కులాలకు ఆరోగ్యశ్రీ రావడానికి ముఖ్య కారణం మందకృష్ణ మాదిగని అని తెలుపుతూ ఎక్కడ అన్యాయం జరిగిన ఏ జాతులకు ప్రమాదం వాటిలిన అక్కడ ఉండి నిలబడి ఉద్యమం చూసి అంటే కేవలం దండోరా గౌరవంగా తెలుపుకుంటూ సంతోషిస్తున్నాం ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.భాగయ్య మాదిగ మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్ళు మర్చిపోవద్దు ఈ యొక్క కార్యక్రమంలో చిట్యాల సాయన్న మాదిగ కొత్తూరు గంగయ్య ఆర్ రవి నీలకంఠం మధు కె అశోక్ ఈశ్వర్ వెంకటి మైసయ్య ఎండి షాకోబ్ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

# వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో కు వినతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక కుమార్ గల్లీలో విద్యుత్ లైను వేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్ టి ఐ జిల్లా ప్రతినిధి గంగాల రవీందర్ ఎమ్మార్వో సునీతకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమార్ గల్లీలో వీధి దీపాలు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే హరిజనవాడకు వెళ్లే ప్రజలు రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వీధిదీపాల ఏర్పాట్లు గతంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఇప్పటికైనా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## - అదనపు కలెక్టర్ చందర్ నాయక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి ఆర్జీలను సత్వర మే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ అధికారు లను ఆదేశించారు. సోమవా రం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ తో కలిసి ప్రజవాణి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 107 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలి ంచి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి ఆర్జి దారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ మొదటి సంవత్సర తరగతులు ప్రారంభం

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామా రెడ్డి 2025 -2026 విద్య సంవత్సరంలో చేరిన నూతన సంవత్సర విద్యార్థులకు తరగతులు ప్రారం భమైనవి అని, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావాలని, కనీసం 70 శాతం హాజరు శాతం ఉండేలా చూసుకోవాలని, విశేషా అనుభవం ఉన్న అధ్యాపకుల సేవలు వినియోగిం చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు కళాశాలలో వ్యవహరించవలసిన అనేక విషయాలపై నిర్వహించే ఓరియం టేషన్ ప్రోగ్రాం 9వ తారీకు బుధ వారం నాడు కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు నూతన ంగా కళాశాలలో చేరిన విద్యార్థు లు అందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినే టర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్, ఐ క్యు ఏసి సమన్వయకర్త అంకం జయప్రకా ష్, ఏఎన్ఓ డాక్టర్ ఏ. సుధాకర్,ఇంచార్జి పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మోపాల్ ఎస్ఎచ్వోగా సుస్మిత

**సూర్య - మోపాల్**

మోపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఎచ్ వో గా సుస్మిత ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ ఎచ్ వో గా పనిచేసిన యాదగిరి గౌడ్ బదిలీలో భాగంగా వీ ఆర్ కు వెళ్లడంతో ఆయన నుంచి ఛార్జి తీసుకు న్నారు. ప్రొబేషన్ కాలం పూర్తి చేసుకున్న ఆమె స్టేషన్ హౌస్ అధికారిగా బాధ్యతల్లోకి వచ్చారు. ఈ మేరకు ఠాణా సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

# శ్రీ కృష్ణ గీతా మందిరం లో శ్రీదేవి భాగవతం పారాయణం

-శ్రీ అర్ధచాతుర్మాస మహావ్రతం స్వామి వేదాంత జ్ఞాన రత్న పూజ్య బ్రహ్మశ్రీ శ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ వారి యొక్క ఆధ్వర్యంలో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని శ్రీ కృష్ణ గీతా మందిరం లో జులై 6వ తేదీ నుండి సెప్టెంబర్ 3వ తారీకు వరకు శ్రీదేవి భాగవత పారాయణాన్ని కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల శ్రీకృష్ణ గీతా మందిరంలో నిర్వహించడం జరుగుతుందని శ్రీ గీత తత్వ జ్ఞాన సత్సంగం కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణా గీతా మందిరం నందు 43వ శ్రీ అర్థచాతుర్మాస మహావ్రతం శ్రీ స్వామి వేదాంత జ్ఞాన రత్న పూజ్య బ్రహ్మశ్రీ శ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ వారి యొక్క ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ గీత మందిరంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన జెండా ఆవిష్కరించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హరి ఓం శ్రీ గురుభ్యోన్నమః ఆధ్యాత్మిక మనగా మతము కాదు ఆచారం కాదు సాంప్రదాయం కాదు అది జీవితం. మానవులందరూ దేవతలుగా జీవించాలని చెప్పేది ఆధ్యాత్మికం మహాత్ములు చూపిన మార్గంలో రాణించాలని చెప్పేది ఆధ్యాత్మికం. ఆధ్యాత్మిక జ్ఞానం వలన మానవ సమాజంలోని అనర్థాలన్ని ఆ అనచబడతాయి. అన్ని అనర్థములకు కారణం ఆధ్యాత్మిక జ్ఞానము లేకపోవడమే కనుక మానవులందరూ ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణిస్తే లోకమంతా సుభిక్షంగా ఉంటుంది ప్రతి సంవత్సరం ఏకాదశి నుండి భాద్ర శుక్ల ఏకాదశి వరకు ఉదయం ఏడు గంటల నుండి 7:30 వరకు ధ్యానం ఏడు గంటల 30 నుండి 8 గంటల 30 నిమిషాల వరకు అన్నపూర్ణ ఉపనిషత్ శ్రావణం పఠనం ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి రాత్రి 7 గంటల 30 నిమిషాల వరకు శ్రీ వేద వ్యాసకృతా శ్రీదేవి భాగవత్ పారాయణం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాత అశోక్, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి రమేష్, ఉపాధ్యక్షులు పాత వెంకటేశం, కోశాధికారి లక్ష్మీపతి మరియు సభ్యులు టంకరి రాజయ్య, దుద్దెల సూర్యం, జగదీశ్వర్, పార్శి రాజు, మ్యాడం సుదర్శన్, వెంకటేశం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సాలూరలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య బోధన్ రూరల్**




సాలూర మండల కేంద్రంలో సోమవారం దండోర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గంగులు, వీహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ గత 31 సంవత్సరాల చరిత్రలో శాంతియుతంగా కొనసాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఉద్యమించిన ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుకై, గుండె జబ్బుల పిల్లల వైద్యంకోసం ఆరోగ్యశ్రీ లాంటి సామాజిక సమస్యల సాధనకు కృషి చేసిందని అన్నారు. మందకృష్ణ మాదిగ అలుపెరగని ఉద్యమ పోరాటంతో ప్రధాని నరేంద్రమోడి ప్రశంసించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి కృషి చేశారని, అలాగే మందకృష్ణమాదికు పద్మశ్రీ అవార్డు అందించి సన్మానించారని అన్నారు. అనంతరం అతిథులకు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భన కేక్ కట్ చేసి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ అల్లె జనార్దన్, కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్,శివకాంత్ పటేల్,నాగరాజు,వెంకట్ పటేల్,ప్రజ్ఞశ్రీ రాజు,బీజేపీ నాయకులు ముట్టెన్ ప్రకాశ్ ,శంకర్ పటేల్,కేజీ గంగారాం,మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్,బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పాండు సింగడి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింబూరి లక్ష్మణ్, గడ్డం రమేష్,అద్దంకి లింగయ్య, గ్రామ అధ్యక్షులు సుభాష్,జేఎల్ఎం చంటి,టన్నే రవి,చాందు,లాలయ్య, లస్మయ్య, లింబయ్య, సాయిలు,నాగురావు,పీరయ్య, పోశెట్టి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించిన మాజీ జెడ్పిటిసి కి కృతజ్ఞతలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ఎస్ ఎస్ 25 ట్రాన్స్ఫార్మర్ మీద ఏర్పడ్డ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు మాజీ జెడ్పిటిసి కి రైతులు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. గత 15 రోజులుగా ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడం విద్యుత్తు వైరు కిందికి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను సదాశివ నగర్ ఉమ్మడి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించడమే కాకుండా విద్యుత్తు లైను మరమ్మతులకు రెండు స్తంభాలు ఇప్పించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి సమస్యను పరిష్కరించినందుకు రుణపడి ఉంటామని అలాగే సహకరించిన పత్రిక విలేకరులకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి కల్పించిన వారిలో పటేల్ సాయిలు మొగులయ్య సిరుగుటి రాజు లింబాద్రి మంద నారాయణ హగ్గు మల్లేష్ కట్లకుంట్ల రాజు ఎల్లయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామమందిర నిర్మాణానికి విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనం గా నిర్మిస్తున్న శ్రీరామ మందిర నిర్మాణానికి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి దంపతులు సోమవారం 51 వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పురం రాజమౌళి దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అయోధ్యలోని శ్రీరామ మందిర స్ఫూర్తితో గ్రామంలో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మించడం జరుగుతుందని, భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగర్తి భూమి రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షు డు తక్కల్ల నర్సారెడ్డి, నాయకులు రెడ్డిగారి నరేందర్ రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ నాగర్తి చిన్న చంద్రారెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సందుగా రి రవీందర్ రెడ్డి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, యాస గంగారెడ్డి, పెద్దోళ్ల రాజి రెడ్డి, శశి కుమార్ పాల్గొన్నారు.

## జులై 9న విద్యుత్ ఉద్యోగుల విధుల బహిష్కరణ

**సూర్య - మోపాల్**



జాతీయ కోఆర్డినేషన్ కమిటి ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ కు ఇచ్చిన పిలుపు మేరకు జాతీయ స్థాయి విద్యుత్ ఉద్యోగులు దేశవ్యాప్తంగా జులై 9న విధుల బహిష్కరణ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నిజామాబాదు జిల్లా టీ జాక్ సమావేశంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటికరణ చేయాలని నిర్ణయానికి వెతిరేకంగా ఒక్క రోజు విధులను బహిస్కరించి జిల్లా పవర్ హౌస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నారు. నిజామాబాద్ ఎంఆర్, డిచ్ పల్లి సెంట్రల్ అఫీస్ డివిజన్లో విద్యుత్ ఉగ్యోగులు ఇంజనీర్లు నిజామాబాద్ పవర్ హౌస్ ముందు, బోధన్, ఆర్మూర్ డివిజన్ ఉద్యోగులు ఇంజనీర్లు ముందు, విధులు బహిస్కరించి ధర్నా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటీసును ఎస్ ఈ రవీందర్ కు ఉద్యోగులు అందచేశారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్ రఘునందన్, కో ఛైర్మెన్ పి. గంగాధర్, కన్వీనర్ బాలేష్ కుమార్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్, ఎస్సీ ఎస్టీ, ఎంప్లాయిస్ జిల్లా కార్యదర్శి గంగారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ఎంఈఓ షౌకత్ అలీ**

**సూర్య,లింగంపేట్**



వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాధికారి షౌకత్ అలీ ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన సోమవారం లింగంపేట్ మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండాపూర్,డిఎన్టి కొండాపూర్ తాండ, లింగంపేట్ బాలికల ప్రాథమిక పాఠశాలను, బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రదోపనోపాధ్యాయురాలు శోభారాణి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు లైబ్రరీలో బుక్స్ చదవాలని విద్యార్థులు ఎదగాలంటే చదువు ఒకటే మార్గమేనని విద్యార్థులకు తెలిపారు. పాఠశాలల్లోని అన్ని రికార్డులు పరిశీలించి విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ యుడైస్ ప్లేస్ లో ఉన్న విద్యార్థుల సంఖ్య వెరిఫికేషన్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా రెండు, మూడవ తరగతి తెలుగు క్లాస్ రూమ్ టీచింగ్ అబ్జర్వేషన్ చేశారు. అనంతరం వంట వస్తువుల స్టాక్ రిజిస్టర్ వస్తువుల నాణ్యత పరిశీలించారు. భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల తల్లిదండ్రులతో మీటింగ్ నిర్వహణ ఏజెంట్ అంశాలు హాజరు పరిశీలించారు. వంట పాత్రలు శుభ్రత వంట చేసేటప్పుడు తీసుకునే జాగ్రత్తలు గురించి మధ్యాహ్నం భోజనం నిర్వాలకు పలు సూచనలు ఇచ్చారు. వీరి వెంట సీఆర్పి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సంధ్యారాణి,గోవర్ధన్ లాల్, ధూప్య రాథోడ్,ప్రశాంత్,సతీష్,శైలజ ఉన్నారు.

## డ్రైనేజీ వల్ల ప్రహరీ గోడకు ప్రమాదం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రం లోని దాస్ హనుమాన్ గల్లి లో డ్రైనేజీ వల్ల తమ ప్రహరీ గోడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని బాధితు డు అహ్మద్ వాపోతున్నారు. గుట్టపై నుండి వచ్చే వర్షపు నీరు డ్రైనేజీలో ఎక్కువయ్యి తమ ఇంటి పరిసరాల గుండా పారుతోందన్నారు. సంబంధిత అధికారులకు డ్రైనేజీ పెద్దగా కట్టాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించు కోని తమ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## రైలు ఢీ కొని గుర్తు తెలియని మహిళ మృతి

**సూర్య - మోపాల్**

పట్టాలు దాటుతూండగా రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ (50) మృతి చెందినట్లు రైల్వే ఎసై సాయరెడ్డి తెలిపారు. ఈ ప్రమాదం నిజామాబాదు - జాన్కం పేట్, మధ్య ఆదివారం జరిగిందన్నారు. నిజామాబాదు స్టేషన్ మేనేజర్ హరికృష్ణ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృత దేహాన్ని జనరల్ ఆసుపత్రి లోని మార్చురీకి తరలించమన్నారు. మృతి రాలి సంబంధికులు ఎవరైనా ఉంటే, 8712658591. 9493451642.నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## అంతక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేత



**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన సత్తిగారి శివనూరి బాషయ్య అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. భాషయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కుల సంఘ సభ్యులు అంతక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుల సభ్యులు మాట్లాడుతూ భాషయ్య అందరితో గ్రామంలో కలివిడిగా ఉండి మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి కుల సంఘ సభ్యులు అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు ఉన్నారు

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు కెటిఆర్

**- రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**

ఈ రోజు వేల్పూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న ఇల్లు పనులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, ఎన్నికల కంటే ముందు రేవంత్ రెడ్డి గారు ప్రతి నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు ఇల్లు లేని పేదల బాధలు విన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే వేల్పూర్ మండలంలో గోదావరి గారు తమకు సొంత ఇల్లు ఉండాలని కలను నెరవేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. పేదలకు సొంత ఇల్లు ఉండాలనే కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం



అందించడమే కాకుండా ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతమయ్యే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తమ తమ ప్రాంతాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం అయ్యే విధంగా వారికి సహాయం అందించాలని ఆయన తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రక్రియలో ఎక్కడ కూడా పార్టీ బేధాలు,తమ మన బేధాలు చూడటం లేదు అని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని వారిని మోసం చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుంది అని ,10 సంవత్సరాల కంటే ముందు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఇప్పుడు కూడా మల్లి కాంగ్రెస్ పార్టీనే ప్రతి గ్రామంలో పేద వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తుంది అని ఆయన అన్నారు కేటీఆర్ మాట్లాడుతూ 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మాట్లాడుతున్నాడని, హైదరాబాద్లో ఉంటూ డ్రగ్స్ వ్యవహారంలో ఉంటే గ్రామాలలో జరిగే అభివృద్ధి ఏమి తెలియదని కావున కేటీఆర్ గ్రామాలలో తిరగాలని అంతేకానీ ముఖ్యమంత్రి గారిపై అవక్కులు చెవక్కులు చేస్తే ఊరుకునేది లేదు అని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రమణ రాజేందర్ రాజేశ్వర్ లావణ్య లహరి తదితరులు పాల్గొన్నారు.

## పునః ప్రారంభానికి సిద్ధమైన ప్రాథమిక పాఠశాల

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని మోటాట్ పల్లి గ్రామంలో విద్యార్థులు లేక 2013 సంవత్సరంలో మూతపడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్నట్లు మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి తెలిపారు. బడిబాట కార్యక్రమంలో 28 మంది విద్యార్థులను గుర్తించి వారి వద్ద నుండి అడ్మిషన్లను తీసుకోవడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశా లను పునః ప్రారంభిస్తున్నట్లు, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ఆయన కోరారు. పాఠశాలను ప్రారంభించేందుకు పాఠశాల ఆవరణను శుభ్రం చేసినట్లు, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన చెప్పార

## సమ్మెను జయప్రదం చేయండి

**–ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టియుసిఐ)జిల్లా ఉపాధ్యకులు ప్రకాశ్ పిలుపు**

**సూర్య రాజంపేట**



జులై 9 నాడు దేశావ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టియుసిఐ) ఆద్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో స్థానిక పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ: ఆదాని అంబానీ కంపెనీలకు వివిధ కంపె నీల యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి కార్మికుల పొట్టను కొట్టే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలనికేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టా లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందన్నారు. మోడీ కార్మికులకు సమ్మెహక్కుకూడా లేకుండా చేశాడు అన్నారు. ఆదాని అంబానీలకు సర్వం ధారా దత్తం చేసి కార్మికులను బలి పశువులు చేశారన్నారు. ప్రస్తుతం కార్మిక వర్గం ఐక్యమై పోరాడితే తప్ప తమ హక్కులను కాపాడుకోలేమ న్నారు. 11 గంటల పని దినాలు తెచ్చి కార్మికులపై పెను భారం వేశార న్నారు. ఎనిమిది గంటల పని దినంకై పోరాడిన చరిత్ర కార్మికులదని కార్మి కుల హక్కులను కాలరాశి ఇలా కట్టు బానిసలు చేశారన్నారు. కార్మిక వర్గానికి పోరాటమే తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమం లో TUCI జిల్లా నాయకులు అనీష్. కిషోర్. పాల్గొన్నారు..

## కుకునూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సన్మానం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని కుకునూరు ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. హరిచరణ్ ఆధ్వర్యంలో నేడు ట్రిబుల్ ఐటీ సాధించిన పి. సహస్ర మరియు ఏ స్వాతిక అనే ఇద్దరు విద్యార్థినులను రాష్ట్ర సహకార సంస్థ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహకార సంస్థ చైర్మన్ శ్రీ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ హాజరై ట్రిబుల్ ఐటీ సాధించిన ఇద్దరు విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. హరి చరణ్ ఘనంగా సత్కరించారు. మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని మౌళిక వసతులు కల్పించడం, ఉపాధ్యాయుల నియామకం, ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు వంటివి



సత్వరమే చేపట్టి పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పెంపుదల కొరకై కృషి చేస్తున్నారని తల్లిదండ్రులు కూడా పూర్తి సహకారం అందించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రైవేటు పాఠశాలలకు పంపి తమ డబ్బులు వృధా చేసుకోవద్దని కోరారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారంలో ఎప్పుడు ముందుంటానని తెలిపారు. అనంతరం పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కలిసి మానాల మోహన్ రెడ్డి ఘనంగా పుష్పమాల ,శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పఠాని గంగాధర్, శ్రీధర్ రావు, రవీందర్, చరణ్ దాస్, నాగరాజు, మల్కన్నా ,అశోక్ ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం హరిప్రసాద్, నరేందర్, నాగేంద్ర, తేజస్విని, స్రవంతి మరియు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ర్యాడ మల్లేష్, సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దాసరి వనిత నర్సయ్య, మాజీ గ్రామ సర్పంచ్ లు పడాల రాజశేఖర్ గౌడ్, భోజపల్లి సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగావళి రవి, జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ భూమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎద్దండి రమేష్, కారోబార్ లింగన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ , బక్కయ్య గారి రాజన్న, పోచంపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన స్థితిలో కంచర్ల ప్రాథమిక పాఠశాల

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని కంచర్ల ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అద్వాన స్థితిలో ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో 130 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, పాఠశాల తరగదు గదులు శిథిలావస్థకు చెంది, అలాగే పాఠశాల ఆవరణలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతు న్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపించారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించా లని గ్రామస్తులు కోరారు

## రాజంపేట, ఆర్గొండ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**- మందకృష్ణ బాటలోనే పునరంకితమవుదాం**

**- మాదిగ జాతి ఉద్యమ చరిత్ర ను సమాజానికి అందించాలి**

**-ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి, మంథని సామ్యేల్ మాదిగ**

**సూర్య రాజంపేట**



ముప్పై సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో అవమానాలు అవరోధాలు ఎదుర్కొంటూనే మాదిగ, మరియు అన్ని ఎస్సీ కులాలకు, సమాజం లోని ఇతర అన్ని కులాలకు ఎన్నో హక్కులు, అవకాశాలు, సాధించిందని, అందులో ప్రధానంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. వికలాంగులు వృద్దులు వితంతువుల పెన్షన్ పెంపు, ఆరోగ్య శ్రీ పథకం, లాంటివి మందకృష్ణ మాదిగ గారు సాధించిన ఫలితాలలో మచ్చుకు కొన్ని మాత్రమే నని ఈరోజు ప్రభుత్వ పథకాలు గా చెప్పుకునే పథకాలన్నీ మందకృష్ణ మాదిగ సాదించిపెట్టిన ఉద్యమ ఫలితాలేనని గుర్తు చేస్తున్నాం. చెప్పులు కుట్టిన చేతులతోనే చరిత్ర తిరగ రాస్తామని చెప్పి ఉద్యమాన్ని మొదలు పెట్టిన మందకృష్ణ మాదిగ చరిత్ర తిరగ రాస్తున్నాడని, కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం పద్మశ్రీ ఇవ్వడం ఒక గొప్ప చరిత్ర అని గుర్తు చేస్తున్నాం. ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా మహిళా నాయకురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ, మాదిగ నాయకులు కె రవి, ప్రవీణ్,జి రాజనర్సయ్య, రాజు, గంగారాం, రాజారాం, చిన్న గంగారాం,సూరయ్య, నవీన్, రమేష్, బాలరాజు, స్వామి, రాజేష్ భీమయ్య, కిషన్, శంకర్, అశోక్, లక్ష్మి,నర్సవ్వ లావణ్య రాజవ్వ శ్యామల సుదర్శన్ లింగం,శశి పాల్గొన్నారు.

## సాలూరలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య బోధన్**



సాలూర మండల కేంద్రంలో సోమవారం దండోర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగ మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గంగులు, వీహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ గత 31 సంవత్సరాల చరిత్రలో శాంతి యుతంగా కొనసాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఉద్యమించిన ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుకై, గుండె జబ్బుల పిల్లల వైద్యంకోసం ఆరోగ్యశ్రీ లాంటి సామాజిక సమస్యల సాధనకు కృషి చేసిందని అన్నారు. మందకృష్ణ మాదిగ అలుపెరగని ఉద్యమ పోరాటంతో ప్రధాని నరేంద్రమోడి ప్రశంసించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి కృషి చేశారని, అలాగే మందకృష్ణమాదికు పద్మశ్రీ అవార్డు అందించి సన్మానించారని అన్నారు. అనంతరం అతిథులకు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. మందకృష్ణమాదిగ జన్మదినం సందర్శన కేక్ కట్ చేసి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ అల్లె జనార్దన్,కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్,శివకాంత్ పటేల్, నాగరాజు, వెంకట్ పటేల్, ప్రజ్ఞశ్రీ రాజు, బీజేపీ నాయకులు ముట్టెన్ ప్రకాశ్, శంకర్ పటేల్, కేజీ గంగారాం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ షకీల్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పాండు సింగడి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింబూరి లక్ష్మణ్, గడ్డం రమేష్,అద్దంకి లింగయ్య, గ్రామ అధ్యక్షులు సుభాష్, జేఎల్ఎం చంటి, టన్నే రవి, చాందు, లాలయ్య, లస్మయ్య, లింబయ్య, సాయిలు, నాగురావు, పీరయ్య, పోశెట్టి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి పి జి హెచ్ , ఎం ఈ ఓ పూర్ణచంద్రరావు ప్రైమరీ స్కూల్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం విజయలక్ష్మి రెండో విడత ఏకరూప దుస్తులు పిల్లలకు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు జంగం సుమలత. కార్యదర్శి హసీనా బేగం. పాఠశాల ఉపాధ్యాయులు బల్ల శ్రీనివాస్. స్వామి. ఐకెపి సిసి సాయిలు. వివోఏ ఇందిరా. మహిళా సంఘాల సభ్యులు వినోద. భార్గవి. కవిత. పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు సన్మానం

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండలం పరిధి సుంకేట్ గ్రామంలో గల హైస్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థినీలను లైన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ ఆధ్వర్య ంలో సోమవారం ఘనంగా సన్మానిం చారు. బాసర ట్రిపుల్ ఐటి లో ప్రవేశం కొరకు అర్హత సాధించినందుకు గాను అంకం శ్రీహిత, బండి అను శ్రీ, వేముల నిహారిక, లను క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్, క్లబ్ సభ్యులు, పూలమా లతో సత్కరించి, శాలువతో సన్మానించి, అభినం దించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని చొరవ, బాధ్యత, వల్ల విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీ లో అర్హత సాధించడానికి కృషి చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయునికి పూలమాలతో సత్కరించి,




సన్మానించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధతో చదువుకోవాలన్నారు. ఇప్పటినుం డే ఒక ఆశయం పెట్టుకుని ఆ ఆశయం కోసం కష్టపడి సాధించాలన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు వస్తుంటాయని, వాటికి భయపడుతూ వెనకడుగు వేయవద్దని సంజీవ్ విద్యార్థులకు బోధించారు. క్రమశిక్షణతో మెదులుతూ, ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటే ఆ ఆశయ ం మిమ్ములను ముందుకు తీసుకెళ్తుందని, ఏ ఆశయం లేనప్పుడు మనం జీవితంలో ముం దుకు వెళ్లడం కష్టతరమవుతు ందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్ పర్సన్ మామిడాల మనోహర్, ప్రోగ్రాం చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, క్లబ్ సభ్యులు జాగీరపు మోహన్ రెడ్డి, సామ శ్రీనివా స్, కడపటి రాజే శ్వర్,ఎలాల భూంరెడ్డి, వాంకారి శ్రీనివాస్, తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య నిజాంసాగర్**



రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సోమవారం జుక్కల్ నియోజక వర్గం లో పర్యటనకు వచ్చిన మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్ రామలింగం,పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, సీనియర్ నాయకులు చీకోటి జయ ప్రదీప్, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్, లతోపాటు నిజాంసాగర్ మహమ్మద్ నగర్, పిట్లం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా మండల ఫోటో యూనియన్ ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు..

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల ఫోటో యూనియన్ ఉపాధ్యక్షుడు నాగరాజు, జన్మదిన వేడుకలు సోమవారం మండల ఫోటో యూనియన్ అధ్యక్షుడు రియాజ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్స్, రమేష్, నర్సా గౌడ్, సాయి, సుమీర్, చింటూ, గణేష్, వజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలురోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన




**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రఘువీర్ సింగ్, పోలీస్ కళాబృం దం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి,శేషారావు లు కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు కు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోనీ మల్కా పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, మండల బిజెపి అధ్యక్షుడు పెద్దడ్ల నర్సింలను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శిం చారు. సోమవారం మల్కాపూర్ గ్రామంలోని పెద్దెళ్ల నరసింహులు నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే నర్సింలకు ఆర్థిక సాయం చేసి అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. నరసింహులుకు చెందిన నూతన నివాసాన్ని అనుమతులు లేవని నెపంతో కూల్చి వేయడం బాధాకరమని అన్నారు. నర్సింలునకు 60 వేల రూపాయల చెక్కును అందజేసి ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ సైతం అందజేస్తా నని హామీ ఇచ్చారు ఈ. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, బారాస కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల పరిధిలోని లక్కోరా గ్రామ శివారులో సోమవా రం ఉదయం 5 గంటల ప్రాంత ంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు .మృతి చెందిన వ్యక్తి జీన్స్ ప్యాంటు బ్లూ షర్టు రెడ్ బనియన్ ధరించి ఉన్నాడు. తల తెగిపడడంతో వ్యక్తి ఎవరన్నది గుర్తు పట్టడం కష్టంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులు ఉన్నతాధికారులకు సంబంధిత అధికారులకు సమాచారాన్ని చేరవేశారు.

## నూతన ఎస్సైను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల నూతన ఎస్సైగా దీపక్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు సోమవారం లింగంపేట్ మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రాం దాస్,రాజేశ్వర్ గౌడ్,ఎస్సై దీపక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలన్నా రు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్, సంగమేశ్వర్,ఇతర గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఏర్పడి 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామాల్లోని జెండాలను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి రిజర్వేషన్ పోరాటాన్ని సాధించిన ఘనత ఆయనకు దక్కింది అన్నారు. అలాగే మందకృష్ణ మాదిగ జన్మదిన సంబరాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శిలు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధన పై ప్రత్యేకంగా దృష్టిని ఏర్పాటు చేయాలి

**సూర్య రెంజల్**



పాఠశాలలోని విద్యార్థుల విద్యా బోధనపై ప్రత్యేక ంగా దృష్టి చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజ నేయులు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండలంలోని ప్రధాన ఉపాధ్యాయుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ర్థులకు విద్యాబోధన చేసే సమయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. విద్యార్థుల సౌకర్యం మేరకు స్కూల్ యూనిఫామ్ ను మరియు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిం దని, దానితోపాటు తరగతి గదిలో విద్యాబోధన పై ప్రత్యేకంగా దృష్టి సారించి ఉత్తమ ప్రతిభను కనబరిచే విధంగా ఉపాధ్యాయులు విద్య బోధన చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ శంకర్, వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షుడు అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిజామాబాదు టౌన్ మోటాడి రెడ్డి సంగం అధ్యక్షులు గా గాధరి సంజీవరెడ్డి

**సూర్య ఇందూర్**



నిజామాబాదు వినాయక నగర్ లోని రాజా రెడ్డి నిలయములో రెడ్డి సంక్షేమ సంఘం వినా యక్‌నగర్ రిజిస్ట్రేషన్ నెంబర్ 369 ఈరోజు సభ్యులందరి సమక్షంలో నూతనంగా ఎన్నిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది పాత కార్యవర్గం సమయం ముగిసినందున నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గాదారి సంజీ వరెడ్డి కార్యదర్శిగా మోతే నవీన్ రెడ్డి కోశాధికారిగా అర్కల శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులుగా 1. ఎడ్ల దామోదర్ రెడ్డి 2. అంగలి మురళీధర్ రెడ్డి సం యుక్త కార్యదర్శిగా కుమార్ రెడ్డి గౌరవ సలహాదార్లు చిన్నపట్ల విజయేందర్ రెడ్డి, గుడిపల్లి నాగిరెడ్డి కోతి చంద్రశేఖర్ రెడ్డి,సాయి రెడ్డి,ఈసీ మెంబర్లుగా మూల జనార్దన్ రెడ్డి, ఏరా వినోద్ రెడ్డి,బేతి రవీందర్ రెడ్డి, మోస్రా గంగా రెడ్డి, .సాయరెడ్డి, లీగల్ అడ్వైజర్ సుభాష్ రెడ్డి పూర్తి సంఘ సభ్యుల సహ కారంతో ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని రెడ్డి సంఘ సభ్యులు అందరూ కలిసి ఎన్నిక జరిపినందుకు గాదరి సంజీవరెడ్డి అధ్యక్షులు పూర్తి కమిటీ వారందరూ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య రెంజల్**

వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేర కు వివరల్లోకి వెళితే మండలంలో ప్రధాన కూడలి వద్ద వాహనాలు తరికి నిర్వహిస్తున్న సమయంలో కొపర్గా గ్రామానికి చెందిన వ్యక్తి మహా రాష్ట్ర లోని నాగపర్ గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి వాహనాలు నడుపు తున్న సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో భాగంగా వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పచ్చగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యాన్ని తాగి వాహానాలను నడిపించరాదని ఎస్ఐ హెచ్చరించారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**సూర్య బాల్కొండ**




తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీ యు సి ఎల్ ఆధ్వర్యంలో బస్సాపూర్ (కిసాన్ నగర్) లంగర్ బీడీ కంపెనీలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఎల్ ) రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తెన్న మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్నటువంటి 44 చట్టాలను మోడీ ప్రభుత్వం 15 చట్టాలను తీసివేసి 26 చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు దేశంలో పూర్తిస్థాయి లేబర్ కోడ్స్ అమల్లోకి రాకముందే జమ్ము కాశ్మీర్ లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందని వారు అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది గంటలు ఉన్న పని దినాన్ని 10:00 చేయడమే కాకుండా రాత్రి షిఫ్ట్ లో మహిళలు పనిచేయాలని నిర్ణయించడం సిగ్గుచేటని వారు తెలిపారు అదేవిధంగా కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని కోరారు సంఘటిత అసంఘటిత కార్మికులకు నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఎన్ పి ఎస్,యు పి ఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటికరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు ఉపాధి హామీ కూలీలకు 600 కూలి చెల్లించాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని వారు కోరారు కాబట్టి ఈ సమ్మెను విజయవంతం చేయడం కోసం కార్మికులు కర్షకులు మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం డి నజీర్ , తూర్పాటి శ్రీనివాస్ నిమ్మల నిఖిల్ నరసయ్య సాయి తేజ సంతోషి టీ విజయ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ను ఆవిష్కరించిన

### రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు మాదిగ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు మాట్లాడుతూ మాదిగ దండోరా అనే ఆర్గనైజేషన్ ను 1994 జూలై 7న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా నుంచి మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దండోరాను ప్రారంభించారు ఆనాటి నుండి నేటి వరకు 31 సంవత్సరాలు సుదీర్ఘమైన పోరాటాలు జరిపి మాదిగ జాతికి పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ వారి తరఫున ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు మాదిగల ఆకాంక్ష అయినటువంటి ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్న సమయంలో జరిగిన పోరాటంలో ఎంతోమంది ప్రాణాలర్పించారు, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ రావడానికి మంద కృష్ణ మాదిగ అని ఆయన అన్నారు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ ఎంఆర్పిఎస్ ఉండి అన్యాయం ఎదిరించడానికి ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ నందం మాదిగ, రొడ్డ నరేష్ మాదిగ, పట్టణ అధ్యక్షులు గార్లుపాల్గొని మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేశారు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు , మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, బిజెపి పార్టీ మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆగల్ దివిటి రాజేష్, కుసలకంటి సతీష్, సత్యం, ఎంఐఎం పార్టీ నాయకుడు రజాక్, గజానంద్, తదితర పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య- నవీపేట్**




ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ జెండా ఎగరవేసి వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగకు జాతి యావత్తు రుణపడి ఉంటుందని. ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాలుగా మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధించడంతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగుల, వృద్ధుల, వితంతుల పింఛన్ ల పెంపు కోసం ఎమ్మార్పీఎస్ ఎంతో కృషి చేసిందని అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలను చేయడానికి ఎమ్మార్పీఎస్ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భయ్య సతీష్, చింతల అరుణ, జీవన్, చింతల సాయన్న, శేఖర్, రాములు, సుధాకర్, బాబు, పోశెట్టి, సాయిలు, గద్దబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్ సి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**సూర్య కమ్మర్‌పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసాకొత్తూర్ గ్రామంలో పీహెచ్ సి చౌట్పల్లి వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ సుప్రియ పాల్గొని రోగులను పరీక్షించడం జరిగింది. అదేవిధంగా అవసర మైన వారికి మందులను అందజేయడం జరిగింది. ఈ వర్షాకాలంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలను వచ్చే వ్యాధులను ప్రజలకు వివరించడం జరిగిం ది ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, అతిసారా,టైఫాయిడ్ సంబందించిన రోగా లు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజే యడం జరిగి ంది,కావున గ్రామ ప్రజలు వర్షాకాలం ముగిసింతవరకు దోమలను నిల్వల ను అరిక ట్టాలని అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని డాక్టర్ స్పందన ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరసయ్య, విడిసి అధ్యక్షుడు సతీష్ మరియు వైద్య అధికారి పిహెచ్ సి డాక్టర్ స్పంద న, ఆరోగ్య విస్తర ణ అధికారి సత్యనారాయణ, వైద్య సిబ్బంది మమత అమృత ఆశా కార్యక ర్తలు గ్రామంలోని ప్రజలు సుమారుగా 54 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేపించుకోవడం జరిగింది.

## విద్యార్థి దశ నుండి ఎన్నికలపై అవగాహన

### - శ్రీ చైతన్య-K5 బ్రాంచ్

**హైదరాబాద్ మేజర్ న్యూస్**




శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ బ్రాంచ్ లో విద్యార్థుల్లో నాయకుల ఎంపిక కోసం నిర్వహించిన క్యాబి నెట్ ఎన్నికల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల పైన అవగాహన ఉండా లని, విద్యార్థి దశను ండే ప్రజాస్వామ్యం విలువలు, నైతిక విలువలు, నాయ కత్వ లక్షణాలు కలిగి ఉండాలని,అలాగే మానవ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, పోలిం గ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించినారు. విద్యార్థుల కు నిర్వహించిన స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొంపల్లి జోన్ ఎజిఎం జివి రమ ణ రావు, ఆర్ఐ చక్రి,జోనల్ కోఆర్డినేటర్ రవి, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ అన్న పూర్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ సాయి కృష్ణ, రెసిడెన్షి యల్ ప్రిన్సిపల్ చందు, డీన్ గోవింద్, వైస్ ప్రిన్సిపల్ మహే ష్, ప్రైమరీ ఇంచార్జ్ వాసవి, ఐపీఎల్ ఇన్చార్జి సీతారాం రెడ్డి, ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్, ఐకాన్ ఇంచార్జి రాములు, సి బ్యాచ్ ఇన్చార్జి బాలరాజు, జోనల్ పి ఈటి హేమం త్, బ్రాంచ్ పిఈటి ఖలీల్ మరియు ఉపాధ్యా యుని ఉపా ధ్యాయులు పాల్గొని విద్యార్థుల క్యాబినెట్ ఎలక్షన్స్ ని విజయవంతంగా నిర్వహించారు.



## ఘనంగా మొహరం పండుగ

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని గ్రామాల్లో మొహరం పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని మసీదుల వద్ద పీర్ల పండుగ ఉత్సవాలను ప్రజలు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పీర్ల వద్ద మజనాటలు ఆడారు.

## ఆస్తి రాయించుకున్నారు నాన్నమ్మని గెంటేశారు

**సూర్య- నవీపేట్**



చిన్ననాటి నుండి ఆలన పాలన చూసిన నానమ్మనే ఆస్తి లాక్కొని మనుమళ్లు గెంటివేసిన ఘటన మండలంలో వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్ గ్రామానికి చెందిన నడవలేని స్థితిలో ఉన్న మేడిగం వెంకటలక్ష్మి పేరున ఐదెకరాల పట్టా భూమి, ఇల్లు ఉన్నాయి. భర్త చనిపోవడంతో చిన్న కొడుకు నాగార్జున రెడ్డి తో కలిసి ఉంటుంది. ఇది గమనించిన పెద్ద కుమారుడు నరసింహా రెడ్డి కొడుకులు రమేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి ఆస్తిని ఎక్కడ చిన్న కొడుకు పేరున రాస్తుందో అని నానమ్మకు మాయమాటలు చెప్పి తన పేరున ఉన్న ఐదు ఎకరాల భూమితో పాటు ఇంటిని వారి పేర్లు పై మార్చుకున్నారని తెలిపారు. ఇట్టి విషయం వెంకటలక్ష్మి తనకు న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ఆశ్రయించి తన గోడును వెళ్ళగక్కుకుంది. తన ఇద్దరి మనవళ్లు 5 ఎకరాల పొలాన్ని ఇంటిని వారి పేరున రాయించుకుని మోసం చేశారని వాపోయింది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్ననని మందులు కొనడానికి డబ్బులు ఇవ్వడం లేదని వారిపై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమైంది. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వెంకటలక్ష్మి కూతుర్లు తెలిపారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద వృద్ధుల పేరు మీద ఉన్న భూమిని ఆమెకే చెందే విధంగా చూడాలని ఆర్డిఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.

## కల్తీకల్లు తరలిస్తున్న వ్యాన్ బోల్తా

### -ముగ్గురికి గాయాలు

**సూర్య- నవీపేట్**



మండలంలోని యంచ సమీపంలో జాతీయ రహదారిపై కల్తీకల్లు లోడుతో వెళ్తున్న వ్యాను టైరు పేలడంతో అదుపు తప్పి బోల్తా పడి వ్యాను లో ఉన్న ముగ్గురు కూలీలకు గాయాలయ్యాయి. నాగేపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఏర్పాటు చేసిన కల్తీకల్లు డిపో నుండి కల్తీకల్లును యంచ గ్రామానికి తరలిస్తున్న వ్యాను సోమవారం తెల్లవారుజామున మిట్టపూర్ దాటగానే యంచ సమీపంలో టైరు పేలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కల్లును సీసాలలో నింపి గ్రామాలలో దించడానికి డిపోలో కూలీలుగా పని చేస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. గాయలైన వారిని మండల కేంద్రంలో గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు సమాచారం. కల్తీకల్లుతయారీ పై ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో యాంటీ నార్కో టిక్ బ్యూరోను కల్తీకల్లు అరికట్టడానికి రంగంలోకి దింపింది. కల్తీ కళ్ళు ఎక్కువగా విక్రయిస్తున్న ప్రదేశాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పూర్తి వివరా లు సేకరిస్తుంది. కానీ ఇక్కడ ఉన్న కల్తీకల్లు డిపో అధికార పార్టీకి చెందిన ప్రధాన నాయకుడిది కావడంతో ఆ డిపో పై చర్యలు తీసుకోవడని ఎ అధి కారులు సాహసం చేయడం లేదు. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అంద లేదని స్థానిక పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుటుంబానికి అండగా ఉంటా

**రాజంపేట సూర్య**



రాజంపేట మండలలోని గుండారం గ్రామ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి సిద్దయ్య గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. అమెరికా పర్యటన ముగించకుని రాగానే సమాచారం తెలిసి వెంటనే వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సిద్ధయ్య చనిపోవడం పార్టీకి తీరని లోటని, గ్రామంలో అందరికీ సహాయపడే మంచి వ్యక్తి అని అన్నారు. సిద్ధయ్య కుటుంబానికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిరాడి శంకర్, కృష్ణ మూర్తి గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఒలింపిక్ అధ్యక్షుణ్ణి మర్యాద పూర్వకముగా డి వై ఎస్ ఓ. పవన్ కుమార్

**సూర్య ఇందూర్**



జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన DYSO పవన్ కుమార్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సత్కరించారు.జిల్లాలో క్రీడా అభివృద్ధి గురించి వారు చర్చించినారు. క్రీడాభివృద్ధికి జిల్లా ఒలంపిక్ సంఘం పక్షాన అన్ని విధాలుగా సహకరిస్తామని సంజీవ్ రెడ్డి తెలిపారు.ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి, కబడ్డీ కోచ్ మీసలా ప్రశాంత్ కుమార్ వున్నారు.

# మహిళా పోలీసు సిబ్బందికి నూతన మెలకువలతో కూడిన శిక్షణ

## వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, ధర్నా లు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమములు , భవిష్యత్తు లో వచ్చే ఎన్నికలను మొదలగునవి దృష్టిలో పెట్టుకొని మహిళా సిబ్బంది తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి నేర్చుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు తెలుసుకోవలసిన నూతనమైనటువంటి స్కిల్స్ / టెక్నిక్స్ జాగ్రత్తలు ,మహిళలకు తమపై తమకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి కావలసిన శిక్షణ గురించి నేర్పించబడును. ప్రతి మహిళా సిబ్బంది తప్పకుండా డ్రైవింగ్ నేర్చుకోవడం స్విమ్మింగ్ నేర్చుకోవడం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా అన్ని రకాల మెలకువలను నేర్చుకొని తర్ఫీదు పొందే విధంగా తీర్చిదిద్దడానికి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం



జరిగింది . ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళల నిరసన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రతి మహిళా సిబ్బంది ఏవిధంగా తమ విధులు నిర్వహించాలో మరియు ఏ విధంగా అట్టి మహిళలను తరలించాలో వీటి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు / స్కిల్స్ / టెక్నిక్స్ కోసం , ప్రతి ఒక్కరికి ఈ శిక్షణ కాలంలో నేర్పించడం జరుగుతుందని , ఈ శిక్షణను ప్రతి మహిళా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ వారం రోజులపాటు ఉంటుందని కొత్త రకాల పద్ధతులను తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణను ప్రభుత్వ స్కూళ్లలో పి.ఈ.టిలు / P. D లుగా ఉన్నటువంటి రెజ్లింగ్ , జూడోలలో జాతీయ పతకాలు తీసుకున్నటువంటి టీచర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (ఏఆర్) రామ చంద్రరావు , నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్ , శేఖర్ బాబు, ప్రభుత్వ స్కూళ్లకు చెందిన సంతోషి రుద్రూర్ హై స్కూల్, అనిత గుండారం జెడ్పిహెచ్ఎస్ స్కూల్, రజని దేగం జడ్పిహెచ్ఎస్ స్కూల్ పాల్గొనడం జరిగింది.



# రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినిలు

- అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆవేదన
- సమస్యను పరిష్కరిస్తానన్న తాసిల్దార్ ప్రేమ్ కుమార్.
- ఆందోళన విరమించిన గిరిజన గురుకుల పాఠశాల బాలికలు.

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు సోమవారం ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినిలు మాట్లాడుతూ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న తాము అన్నం తినేటప్పుడు తరచుగా పురుగులు వస్తున్నాయని ఈ విషయంపై పలుమార్లు ప్రిన్సిపల్ , అధ్యాపకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పని పరిస్థితిలో వచ్చి రోడ్డుపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు.



## ఎమ్మార్పీస్ జెండా ఆవిష్కరణ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ జెండా ఎగురవేసినట్లు ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు నెల్లూరి గంగారం తెలిపారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాల పూర్తి చేసుకొని 31 సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా లింగంపేట్ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ జెండా ఎగురవేశామన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ 60 వ పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరి కొకరు స్వీట్ లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ధ్యామని భూపతి, అల్లూరి,ఆశయ్య,నర్సరీ రాజు,వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తురెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..

-రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

-దత్తురెడ్డి కుటుంబానికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం..

**సూర్య పిట్లం**



సీనియర్ జర్నలిస్ట్ జీడిపల్లి దత్తురెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెర్వు గ్రామానికి చెందిన దత్తురెడ్డి (37) ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన స్వగ్రామం అయిన మద్దెలచెర్వు గ్రామానికి వెంకట్ రెడ్డి వెళ్లి దత్తురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న దత్తురెడ్డి భార్య, తల్లిని ఓదార్చారు. జర్నలిస్ట్ గా దత్తురెడ్డి విశేష సేవలు అందించారన్నారు. నల్లగొండలో సుధీర్ఘ కాలం పని చేసిన దత్తురెడ్డి జిల్లా అభివృద్ధికి తన కథనాల ద్వారా ఎంతో సహకారం అందించారన్నారు. ఈ సందర్భంగా దత్తురెడ్డి భార్య ప్రియాంకకు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందించారు. దత్తురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో జహిరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు. గుత్తా పరామర్శ, ఆర్థిక సహాయం అందజేతపిట్లం: సీనియర్ జర్నలిస్ట్ జీడిపల్లి దత్తురెడ్డి కుటుంబ సభ్యులకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఫోన్ లో దత్తురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.

## హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

**సూర్య పిట్లం**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సోమవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పూల మొక్క అందజేసి ఆయనకు స్వాగతం పలికారు. పిట్లం మండలం తిమ్మనగర్ వద్ద రూ.4.86 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని మంత్రి కోమటిరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుతో కలిసి ప్రారంభించారు.

## మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**సూర్య రెంజల్**



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో జండా ఆవిష్కరణను ఏర్పాటు చేశారు. సోమవారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖులు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు లసిం భూమయ్య మాట్లాడుతూ... రాష్ట్ర వర్గీకరణలో ఎమ్మార్పీఎస్ ప్రముఖ పాత్రను పోషించి మాదిగ ఉపకులాలకు ఎంతో ఉపయోగపడే వర్గీకరణను సాధించడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ బడుగు బలహీన వర్గాలతో పాటు సంపన్న వర్గాలతో కూడా కలిసి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల, జిల్లా నాయకులు సాయికుమార్, పులిదర్, పోచయ్య, శ్రీకాంత్,పోశెట్టి, మహేందర్, సాయిలు, శంకర్, తేజ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండలంలోని చీనూరు గ్రా మంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, సోమవారం ఎంపీడీవో ప్రభాకర్ చారి, పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులు చేపడుతున్న ఇండ్ల నిర్మాణం పనులు త్వరిగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో మొత్తం 17 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లు గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నందుకు ఏమైనా సమస్యలుటే తమకు తెలిపాలని సూచించారు. అనంతరం.గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.ప్రస్తుత వర్షాకాలంలో గ్రామపంచా యతీ పరిధిలో ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సరేందర్ కు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో బాగేపల్లి వాసి మృతి

**సూర్య రెంజల్.**



మండలంలోని బాగేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎడపల్లి మండలంలోని దూపల్లి గేటు సమీపంలో ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో రెంజల్ మండలం బాగేపల్లి గ్రామానికి చెందిన వద్యాల రాములు 54 సంవత్సరాల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. భార్య ఇందిరా తో కలిసి నిజామాబాద్ నుండి స్వగ్రామానికి వెళుతుండగా దూపల్లి రోడ్డు దాటుతుండగా బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న వాహనం వాహనం ఢీకొనడంతో అక్కడక్కడ మృతి చెందడంతో పాటు అతని భార్యకి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారులు..

**సూర్య- నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలో గత 2022 నుంచి 24 వరకు మూడు సంవత్సరాలలో 5 లేదా అంతకు పైగా ప్రమాదాలు జరిగిన ప్రదేశాలు ధర్మారం ఎక్స్ రోడ్డు నుండి అబ్బాపూర్(ఎం) పెట్రోల్ బంక్ వరకు, కందకుర్తి ఎక్స్ రోడ్ నుండి దత్త మెడికల్ వరకు బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సోమవారం వాటిని పరిశీలించారు. ప్రమాదాలు జరగడానికి గల కారణాలు ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. చాలా రోజుల నుండి మండల కేంద్రంలో రహదారికి ఇరువైపులా కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించి కబ్జాలను స్వచ్ఛందంగా తొలగించాలని కబ్జాదారులను ఆదేశించారు. లేనియెడల పంచాయతీ కార్యదర్శి తో కలిసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఈ రామ్మోహన్, జిల్లా ఎలక్ట్రానిక్ డిస్టిక్ యాక్సిడెంట్ రిపోర్టర్ వర్ష నిహంత్, ఎస్సై వినయ్ కుమార్, ఎంపీడీవో నాగనాథ్, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థిని కీర్తి త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన సందర్భంగా సోమవారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్ కీర్తిని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి త్రిబుల్ ఐటీలో సీట్స్ సాధించిన కీర్తి ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు

**సూర్య మాక్లూర్**




మండలంలోని చిక్లీ గ్రామంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏంఎస్పీ జిల్లా అధ్యక్షుడు సరికేల పోశెట్టి హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో మమత,పద్మ,కంఠం రమేష్,బోజన్న,కాశీరాం,నరేందర్, రాజు,శ్రీకాంత్,బాబూరావు,గంగన్న, బాబన్న,తదితరులు పాల్గొన్నారు.